

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 18 అక్టోబర్ 2025 8 పేజీలు



### ధాన్యం సేకరణ ప్రక్రియ

# సజావుగా జరగాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## - కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా పాలనాధికారి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిష్టర్‌లలో నమోదు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన మీదట వారికి రసీదులు అందించాలని, సదరు రైతు వివరాలు క్రాప్ బుకింగ్ డేటాలో నమోదై ఉన్నాయా అని పరిశీలించుకోవాలని సూచించారు. మోస్రా, చందూర్, వర్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఆయా కేంద్రాలలో ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి ధాన్యం సేకరించారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిష్టర్లలో అన్ని వివరాలు సక్రమంగా రాయాలని, ట్రక్ షీట్లు వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్ని బ్యాగులు, గ్రెయిన్ క్యాలీపర్లు, మాయిశ్చర్ మీటర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధి కారులను ఆదేశించారు. లోడింగ్, అన్‌లోడింగ్‌లో జాప్యం జరగకుండా సరిపడా హమాలీలను (మిగతా 2లో)



### డిసిసి అధ్యక్ష ఎంపికలో

# సిఫార్సులు నడవవు

## - ఏఐసీసీ పరిశీలకులు రాజ్ పాల్ ఖరోల

**సూర్య నిజాంసాగర్-**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎంపికలో ఎవరి సిఫార్సులు నడవవని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తెలంగాణ పరిశీలకులు రాజ్ పాల్ ఖరోల అన్నారు. శుక్రవారం నిజాంసాగర్ ప్రాజెక్టు పై గుల్గస్తు వద్ద కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎంపికలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వచ్చిన ఏఐసీసీ పరిశీలకులు రాజ్ పాల్ కరోలా, టిపిసిసి పరిశీలకులు అశోక్ రెడ్డిలకు గుల్గస్తు వద్ద జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌లు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో (మిగతా 2లో)



### ఉపాధ్యాయుడిగా మారిన

# జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిస్థితిని సమీక్షించిన అనంతరం కలెక్టర్ స్వయంగా 10వ తరగతి విద్యార్థులకు సోలార్ సిస్టంపై పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులతో చర్చ జరిపి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు (మిగతా 2లో)



# పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం



## - ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## - నెలవారీ సమీక్షా సమావేశంలో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ఇన్వెస్టిగేషన్లో (మిగతా 2లో)

### కార్యకర్తలే జిల్లా అధ్యక్షున్ని

# ఎన్నుకోవడం సంతోషకరం

## - రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలో కార్యకర్తల అభిప్రాయ సేకరణలో భాగంగా డిచ్‌పల్లి, ధర్పల్లిలలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లలో నిర్వహించిన “సంఘటన్ శ్రీజన్ అభియాన్” సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన “ప్రజాస్వామ్య విధానంలో కార్యకర్తల చేతనే జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడం ఎంతో సంతోషకరం. ఇతర పార్టీల్లోలాగాపై అధికారుల నిర్ణయం కాదు, కార్యకర్తలే తామే నాయకుడిని ఎన్నుకోవడం కాంగ్రెస్ ప్రత్యేకత,” అని అన్నారు. అదే విధంగా, నిజామాబాద్ జిల్లాకు అగ్రికల్చర్ కళాశాల కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అగ్రికల్చర్ కళాశాల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పడేందుకు తాను వర్షాకాల శాసనసభ సమావేశాల్లో చేసిన కృషి ఫలించిందని చెప్పారు. “42% బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ కట్టుబడి (మిగతా 2లో)



# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరగాలి

*(మొదటి పేజీ తరువాయి)*

నియమించుకోవాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అన్ని కేంద్రాలకు అవసరమైన మేర టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పంపాలన్నారు. లారీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపరిచిన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పూర్తిస్థాయి మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ కోసం ఈసారి జిల్లాలో 670 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 300 వరకు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. వరి కోతలు పూర్తయ్యి, ధాన్యం దిగుబడులు రావడం ప్రారంభం అవుతున్న విధంగా ఆయా ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే, వెంటనే తూకం జరిపి, నిర్దేశిత రైస్ మిల్లులకు పంపడం జరుగుతుందని అన్నారు. మొక్కజొన్న పంట సాగు చేసిన ప్రాంతాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, సహకార శాఖ అధికారి అంబర్ సింగ్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం

*(మొదటి పేజీ తరువాయి)*

ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శక దర్యాప్తు జరగాలని, కేసు నమోదు నుండి చార్జీషీటు వరకు ప్రతి అంశాన్ని కూలంకషంగా పరిశీలించి ఫైనల్ చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించడానికి అన్ని స్థాయి అధికారులను ఆదేశించారు. పాత, కొత్త కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా పని చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజలకు అందుబాటులో ఉండి, సత్వర న్యాయం అందించాలనూ స్పష్టంగా సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా సురక్షితంగా పండగను జరుపుకోవాలి: పండుగ ఉత్సాహంలో బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించండి. స్వయంరక్షణ, ఇతరుల భద్రతను ప్రథమంగా ఉంచి ఆనందంగా పండగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. అదేవిధంగా, జిల్లాలో జూదంపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఎవరైనా అక్రమంగా జూదం ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

- రౌడీలు, సస్పెక్టులు అనుమానితులపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలతో కట్టడి చేయాలని సూచించారు.
- ఓపెన్ డ్రింకింగ్, గ్యాంబ్లింగ్, గేమింగ్, మట్కా వంటి అక్రమ కార్యకలాపాలను కఠిన చర్యలతో రూపుమాపాలని ఆదేశించారు.
- ఫేక్ నంబర్ ప్లేట్లు, నెంబర్ ప్లేట్ల మార్పులపై క్షుణ్ణ తనిఖీ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టుతూ, రోడ్ సేఫ్టీ కమిటీ మరియు సంబంధిత శాఖలతో కలిసి ప్రమాద స్థలాలను పరిశీలించి తగిన భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు.
- డ్రంక్ %డ% డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు భద్రతను పెంపొందించాలి.
- ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి సమస్యలను త్వరగా పరిష్కరించాలి.
- దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. రాత్రి సమయాల్లో బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది నిరంతర పహారా నిర్వహించాలి.
- డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరి సమస్యలను పరిష్కరించాలి, ఎలాంటి ఆలస్యం వహించరాదు.
- నాన్ బేలబుల్ వారెంట్లు (%చీడీబీం%) సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలి.
- సీసీటీఎన్ఎస్‌లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2, రిమాండ్ డైరీ, చార్జ్‌షీట్, సీసీ నంబర్ వంటి అన్ని వివరాలను రోజువారీగా అప్డేట్ చేయడం ద్వారా పారదర్శకత మరియు సమర్థతను నిర్ధారించాలి.

సమావేశంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్ యెల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి , సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు స్టేషన్ ల రైటర్లు డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష ఎంపికలో సిఫార్సులు నడవవు




*(మొదటి పేజీ తరువాయి)*

ఏఐసీసీ పరిశీలకులు రాజ్ పాల్ కరోల మాట్లాడుతూ సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ ఏ చిన్న కార్యకర్త అయిన ఏ పదవికి అయినా చేపట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కొనసాగుతోందని ప్రస్తుతం చత్తీస్గడ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో కొనసాగుతుందన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలు దేశంలో ప్రజాస్వామ్యం రక్షణ కోసం పోరాడుతున్నారు కాబట్టి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో కూడా ప్రజాస్వామ్యం ఉండాలని సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించారు అన్నారు. ప్రతి కార్యకర్త, యువకులు, మహిళలు, డిసిసి అధ్యక్ష పదవి కోసం పోటీ పడవచ్చు అన్నారు. డిసిసి అధ్యక్ష ఎంపిక కోసం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతు ఒదన్నారు. కార్యకర్తలు నాయకులు తెలిపిన అభిప్రాయాలను నివేదిక రూపంలో ఏఐసీసీ కి అందించడం జరుగుతుందన్నారు. డిసిసి ల ఎంపికలో టీపీసిసి పాత్ర ఏమి లేదు అన్నారు .కేవలం ఏఐసీసీ పర్యవేక్షణలోనే అధ్యక్షుల ఎంపిక జరుగుతుందన్నారు. ఎన్నికల్లో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేయరని, అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారని వారి అభిప్రాయాలను సైతం తీసుకొని నివేదికను తయారు చేస్తామన్నారు. బార్ అసోసియేషన్,ట్యాక్సీ వాళ్లతో సైతం మాట్లాడతామన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికే డిసిసి పదవి వస్తుందన్నారు .పదవి వచ్చాక ఇంట్లో కూర్చోవద్దని పని చేయాలన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు కొనసాగిందన్నారు. ఈ యాత్రలో లక్షల మంది రాహుల్ గాంధీని కలిశారని, ఆయన ప్రజల సమస్యలను స్వయంగా చూసి తెలుసుకున్నారు అన్నారు. దేశంలో జీఎస్టీ తగ్గించామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని ఎవరు పెట్టారు అన్నారు. గతంలో రాహుల్ గాంధీ జీఎస్టీ ని గబ్బర్ సింగ్ టాక్స్ అన్నారు అని పేర్కొన్నారు. జీఎస్టీ వల్ల దేశ ప్రజల పరిస్థితి పాడయింది అన్నారు. పేదల నుండి జీఎస్టీ రూపంలో టాక్సులు దోచుకున్నారు అన్నారు. జీఎస్టీ ని పెంచిన వారే తగ్గించామని చెప్పడం విడ్డూరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల పక్షాన పోరాడుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులందరూ కలిసికట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపాలిటీల ఎన్నికలు, ఇతర ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. సమావేశం అనంతరం డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జుక్కల్ నియోజకవర్గంలోని 8 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జుక్కల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్‌లతోపాటు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

*(మొదటి పేజీ తరువాయి)*

విద్యాగానకు కేంద్ర బిందువులని,ఒక చిన్న మార్పు పిల్లల జీవితాలను మారుస్తుందని, అందుకే తరచూ పాఠశాలలకు వచ్చి విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమవడం అవసరమని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీసి మెను ప్రకారం పౌష్టికాహారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పాఠశాలలపై మండల అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు,ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,ఎం.ఈ.ఓ రాజగంగారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకోవడం సంతోషకరం

*(మొదటి పేజీ తరువాయి)*

ఉంది. కానీ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు దానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి. బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది," అని భూపతి రెడ్డి తెలిపారు. అలాగే త్వరలో నిజామాబాద్ జిల్లాకు వెటర్నరీ కాలేజ్ కూడా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరనని చెప్పారు.

### కాంగ్రెస్ సేవాదారులకే ప్రాధాన్యత

**- కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్ణాటక ఎమ్మెల్యే మరియు ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్ మాట్లాడుతూ"కాంగ్రెస్ పార్టీకి కనీసం ఐదు సంవత్సరాలుగా నిష్కళంకంగా సేవలందించిన, ప్రజలతో కలిసి పనిచేసే కార్యకర్తకే జిల్లా అధ్యక్ష పదవి దక్కేలా చర్యలు తీసుకుంటాం," అన్నారు. గ్రామాల వారీగా, మండలాల వారీగా కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఏఐసీసీకి పంపిస్తామని తెలిపారు. "సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో ఈ నియామక ప్రక్రియ జరుగుతోంది.బీజేపీ పాలనలో రైతులు, మైనార్టీలు, బలహీన వర్గాలు నష్టపోయారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయాన్ని సాధించాలి," అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్లమెంటరీ అబ్జర్వర్ బల్మూరి వెంకట్ నర్సింగ్ రావు, మాజీ మేయర్ పరిజతం రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, నగేష్ రెడ్డి, మారా చంద్రమోహన్ రెడ్డి, వేణు యాదవ్ తో పాటు పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేకరీ వద్ద అర్ధరాత్రి ప్రమాదం.. ముగ్గురికి గాయాలు

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని సాత్పూల్ వద్ద గల స్ప్రింగ్ బేకరీ వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచుతున్న బేకరీ వద్ద వాహనాలు సైతం రోడ్డుపై నిలిపి ఉంచడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రతిరోజు అర్ధరాత్రి దాటేవరకు బేకరీ తెరిచి ఉంటుందని రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుందని దీనిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టలేకపోతున్నారని గతంలో కూడా ఈ విషయంపై వార్తలు ప్రచురితం చేసిన సందర్భాలు ఉన్నాయని అప్పుడే పట్టించుకుంటే ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగవు కదా అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఏది ఏమైనా అర్థ రాత్రి వరకు కొనసాగుతున్న బేకరీపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బంద్.... టీజీవిపి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున జిల్లా బందుకు పిలుపునిచ్చారు.కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ రేపు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఏదైతే 42 శాతం బీసీ రిజర్వేషన్ కొరకై బీసీ సంఘాలు తలపెట్టినటువంటి తెలంగాణ బందుకు తెలంగాణ విద్యార్థి పరిషత్ బిజెపి సంపూర్ణంగా మద్దతు తెలుపుతా ఉంది కాబట్టి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పాఠశాల మరియు కళాశాలలో సంపూర్ణంగా బందుకు పిలుపునివ్వడం జరుగుతోంది ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించగలరు. అలాగే పాఠశాల కళాశాల యాజమాన్యాలు ఈ బందుకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ప్రతి ఒక్క పాఠశాల కళాశాలలో బంద్ పెట్టాలని టీజీవిపి విద్యార్థి పరిషత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బిక్నూర్ మండల ప్రెసిడెంట్ భరత్ రాజ్ ధనుష్ రాహుల్ అఖిల్ అబాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన డీసీసీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ప్రోకేటివ్ పోస్టులపై జిల్లా ఎస్పీకిఫిర్యాదు సోషల్ మీడియాలో వేర్వేరు వర్గాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టడం, శాంతి భద్రతలకు భంగం చేయడం,ప్రభుత్వాన్ని అపఖ్యాతి పరచడం వంటి విషయాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు మరియు అనుచరులు, పార్టీ ప్రతినిధి కల్వకుంట్ల తారక రామారావు మార్గదర్శకత్వంలో, సామాజిక మాధ్యమాల ద్వారా ఉద్దేశపూర్వకంగా దూషణాత్మకమైన, అపప్రథ కలిగించే పోస్టులు చేస్తున్నారని ఎస్పీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ ఫిర్యాదు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పై అవమానకరంగా, తప్పుడు



ఆరోపణలతో రూపొందించబడి ప్రజల్లో ఉద్రిక్తత అశాంతిని సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు ఈ పోస్టులు కనిపిస్తున్నాయని అన్నారు. ఆ పోస్టుల లో నిరాధార ఆరోపణలు, అసభ్య పదజాలం, తప్పుదారి పట్టించే కథనాలు ఉండి, ఇవి ముఖ్యమంత్రి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో ప్రజల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి. ఇలాంటి పోస్టులు ముఖ్యంగా ట్విట్టర్ (X) వంటి అధికారిక సామాజిక మాధ్యమ వేదికలలో విస్తృతంగా ప్రచారం చేయబడుతున్నాయి. ఈ పోస్టులు బీఆర్ఎస్ పార్టీ అధికారిక హ్యాండిల్‌లో, కేటీఆర్, ఆయన అనుచరుల ద్వారా పోస్ట్ చేయబడ్డాయి. సంబంధిత పోస్టుల లింకులు టెక్స్ట్ మెసేజ్లు ఎస్పీకి సమర్పించారు. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని, సంబంధిత BNSS మరియు సమాచార సాంకేతిక చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పాము. పోస్టుల లింకులను అందజేస్తూ, వాటిపై దర్యాప్తు జరిపి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరాం. గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ తగిన చర్యలు తీసుకోబడలేదు. కాబట్టి ఈసారి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండ్ల రాజు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గో నే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, రవీందర్ గౌడ్, సిరాజుద్దీన్, సర్వర్,చందు,సత్యం, రఫీ, అజ్మత్,లక్కపత్తిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

**సూర్య బాన్సువాడ రూరల్**



బీసీలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షు డు,బీసీ జేఏసీ రాష్ట్ర నాయకుడు పిట్ల శ్రీధర్ అన్నారు .శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్ బీ అతిథిగృహం లో బీసీ జేఏసీ నాయకులు సమావేశం నిర్వ హించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నిర్వ హించే బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రెడ్డి వర్గానికి చెందిన ఓ వ్యక్తి బీసీ రిజర్వేషన్లపై కోర్టులో కేసు వేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ,రాష్ట్రంలో 9 శాతం ఉన్న ఉన్నత వర్గాలకు 10% రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు బీసీలు వ్యతి రేకించలేదని గుర్తు చేశారు విద్యా,ఉపాధి, రాజకీయ రంగాల్లో బీసీల కు 42% రిజర్వేషన్లు తప్పనిసరిగా ఉండాలని పిట్ల శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం గంగాధర్, వారాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల రాజులు,అచ్చుకట్ల జీవన్, బాలకృష్ణ,లింగం,శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు షేక్ జుబేర్ జన్మదిన వేడుకలు ఘనంగా

**సూర్య నసురుల్లాబాద్**



బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జుబేర్ జన్మ దినాన్ని నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఘనంగానిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు. జుబేర్ సమక్షంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రం వద్ద చిన్నారులకు పలుకులు, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో జుబేర్ మమేకమై వారికి మిఠాయిలుఅందజేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, వెంకట్ సార్, అల్లం రాములు, లక్ష్మణ్, రాము, కృష్ణ, రమేష్, నందు, అక్తర్, మోసిన్, శేఖర్, భాస్కర్, భూమయ్య, సాయిలు, భూషణ్, సాయిలు, దార పోశెట్టి రాజు, దత్తు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించడంలో సొసైటీ సేవలు సంతృప్తికరం

**సూర్య- బిక్కనూర్**



రైతులకు మెరుగైన సేవలు అందించ డంలో మండలంలోని అంతంపల్లి సొసైటీ ముందు వరుసలో ఉండడం అభినందనీయమని, సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి చెప్పారు. శుక్రవారం సొసైటీ ఆవరణలో 60వ వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లిం చిన 276 మంది రైతులకు రెండు లక్షల 29వేల 50 రూపాయల నగదు ను రైతులకు డిపెండింగ్ పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ఎరువులు,విత్తనాలు, కొనుగోలు దాన్యం నిలువ ఉంచేందుకు నూతనంగా గోదాములు నిర్మించుకోవాలని సొసైటీ డైరెక్టర్లు రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అంతకుముందు సొసైటీ సీఈఓ సొసైటీకి వచ్చిన ఆదాయం, ఖర్చు వివరాలను రైతులకు వివరించారు. రుణాలు పెండింగ్ లో ఉన్న రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిషన్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ ఏనుగు రాజిరెడ్డి, డైరెక్టర్లు పిట్ల రాములు, పున్న గంగయ్య, ధర్మారెడ్డి, బసవ రాజిరెడ్డి, రమేష్, జీడి స్వరూప సిద్ధిరాములు, హేమేందర్ రెడ్డి, గడ్డం శోభ సిద్ధిరామిరెడ్డి, జిల్లెల్ల సిద్ధిరామిరెడ్డి, ఏనుగు ఎల్లారెడ్డి, సొసైటీ సిబ్బంది సందీప్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ సందీప్, అటెండర్ పోచయ్య, సొసైటీ పరిధిలోని అంతంపల్లి, లక్ష్మీదేవినిపల్లి రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసిన డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి

**సూర్య బాన్సువాడ**



బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ను పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొండలవాడి శంకర్ కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు బోధన్ నుండి బాన్సువాడ నియోజకవర్గం వర్ని మం డలం బడాపహాడ్ మీదుగా గాంధారి వరకు నడిచే బస్సు సర్వీస్‌ను పునఃప్రారం భించాలని కోరారు. కరోనా కాలం నుండి ఈ మార్గంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో భక్తులు మరియు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని వివరించారు. బడాపహా డ్ దర్గాకు తెలంగాణ, కర్ణాటక,మహారాష్ట్ర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని,వారి రాకపోక లకు ఈ బస్సు చాలా ఉపయోగకరమని తెలిపా రు. అదేవిధంగా వర్ని ప్రాంత ప్రజలకు కామారెడ్డి వైపునకు వెళ్లేందుకు గాంధారి వరకు బస్సు సర్వీస్‌ను విస్తరించడం సౌకర్యవంతంగా ఉంటుందని సూచిం చారు. దీనిపై డిపో మేనేజర్ విశ్వనాథ్ సానుకూలంగా స్పందించి,త్వరలో సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాములు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి కార్యాలయం పై దాడులకు నిరసనగా ధర్నా

**సూర్య బాన్సువాడరూరల్**




బాన్స్వాడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం బాన్సువాడ ప్రెస్ క్లబ్ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సాక్షి పై కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని వాస్తవాలు రాస్తున్న పత్రిక గొంతు నొక్కే ప్రయ త్నాలు చేస్తుందని ఆరోపించారు. సాక్షి ఎడిటర్ తో సహా జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం విరమించుకోవా లని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధా కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయ కులు,ప్రజలు పాల్గొన్నారు

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- వైద్యురాలు దివ్య**

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వైద్యురాలు దివ్య విద్యార్థులకు సూచిం చారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బిసి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. విద్యార్థులు ఉపయోగించే టవాళ్లను, దుప్పట్లను ప్రతివారం వేడి నీటిలో శుభ్రం చేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, వసతి గృహంలో అందించే నాణ్యమైన ఆహారాన్ని సమయం ప్రకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్త వనజ, వసతి గృహ సిబ్బంది, వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు

## వరద బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**సూర్య- బిక్కనూర్**



గత ఆగస్టు నెలలో కురిసిన అతి భారీ వర్షాలకు మండలంలో కూలిన ఇండ్ల బాధితులకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో భారీ వర్షాలకు ఇల్లు కూలిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ కాపీలతోపాటు, నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు ఇండ్లు కూలిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, గ్రామ మాజీ సర్పంచ్ తుడుం స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జీవన్, పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధిరాములు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ఆధునిక నరకాసుర దహనం

**సూర్య బాన్సువాడ**




దీపావళి పండుగను పురస్కరించుకుని, బాన్సువాడ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా చిన్నపిల్లల ఆరోగ్యానికి ముప్పుగా మారిన జంక్ ఫుడ్‌లను ఆధునిక నరకాసురుడిగా ప్రతీకాత్మకంగా చూపిస్తూ, జంక్ ఫుడ్ నరకాసురుని బొమ్మ దహన కార్యక్రమంను విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లల్లో జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, ఆరోగ్యపరమైన సమస్య లపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ మని ప్రిన్సిపాల్ లావణ్య నరేష్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు సౌభాగ్య,వీణ,సునీత, సుష్మా, రేఖ,మౌనిక, గౌతమి,సవిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు స్వయంగా నినాదాలు చేస్తూ, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనే సందేశాన్ని అందించారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీసీ సంఘాల ఐక్యత కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా బందు తెలుపుతూ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు భారత రాష్ట్ర సమితి BRS మరియు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ అన్న సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంనామాని, బంద్ లో ప్రత్యక్షంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పాల్గొంటామని BRS యూత్ పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా BRS యూత్ పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను మరియు కామారెడ్డి బీసీ డిప్లరేషన్ అమలు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదవ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు. BC JAC BRS తో కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను మరియు సంఘాలతో పాటు బందులో పాల్గొనాలని వారి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులు గడికింది చంద్రకాంత్ యూత్ ప్రచార కార్యదర్శి తోట సంగమేశ్వర్ యూత్ కోశాధికారి నీరడీ సాయి BRS యూత్ నాయకులు పరశురాంగౌడ్ షేక్ సమీర్ రాజకుమార్ ఆనంద్ శ్రవణ్ నిశ్వంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ ఈ-కిడ్స్ విద్యార్థులు ఫైర్ స్టేషన్ సందర్శన

**సూర్య ఇందూర్**



నారాయణ స్కూల్, తన విద్యార్థుల కు అనుభవపూర్వక అభ్యాసాన్ని అందించే ప్రయత్నంలో, ఈ-కిడ్స్ విద్యార్థుల కోసం ఫైర్ స్టేషన్ సందర్శనను నిర్వహించింది.ఈ సందర్శనకు AGM శివాజీ, ప్రిన్సిపాల్ చందన మేడమ్, E-కిడ్స్ ZCO కల్పన మేడమ్,ఏఓ రామకృష్ణ గారు మరియు వైస్ ప్రిన్సిపాల్ తిరుమల మేడమ్ గారు నాయకత్వం వహించారు.అగ్నిమాపక భద్రత మరియు నివారణ చర్యల గురించి పిల్లలలో అవగాహన కల్పించడం ఈ సందర్శన లక్ష్యం. విద్యార్థులను అగ్నిమాపక కేంద్రం పర్యటనకు తీసుకెళ్లా రు,అక్కడ అగ్నిమాపక శాఖ ఉపయోగించే వివిధ పరికరాలు మరియు వాహనాల గురించి వారికి వివరించారు.అగ్నిమాపక భద్రత యొక్క ప్రాముఖ్యత మరియు అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది పాత్ర గురించి తెలుసుకోవడానికి ఈ సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది. విద్యార్థులు ఉత్సాహంగా మరియు సందర్శన అంతటా నిమగ్నమై, ప్రశ్నలు అడిగారు మరియు అనుభవం నుండి నేర్చుకున్నారు.విద్యార్థులకు విద్యను అందించడంలో మరియు అగ్నిమాపక భద్రత గురించి అవగాహన కల్పించడంలో అగ్నిమాపక శాఖ చేసిన కృషికి పాఠశాల అధికారులు తమ ప్రశంసలను వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



అంక్సాపూర్ గ్రామంలో పలు అనా రోగ్య కారణాలవల్ల చికిత్స తీసుకున్న 9 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన అయిన చెక్కులను కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల రాజేశ్వర్, పాషాపు రమేష్, జగిర్యాల చరణ్ లు పంపిణీ చేశారు. ఇట్టి చెక్కులను మంజూరు చేయించి న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి దినపత్రిక పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలను వెంటనే మానుకోవాలి

**సూర్య ఇందూర్**



సాక్షి దినపత్రికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి దినపత్రికపై చేపడుతున్న కక్ష సాధింపు చర్యలను వెంటనే మానుకోవాలని వామపక్ష సంఘాల నాయకులు నిజామాబాద్ జిల్లా సాక్షి దినపత్రిక విలేకరులు ఇతర సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఆ పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి మీద అక్కడి ప్రభుత్వం వరుసగా కేసులు పెట్టడంతో పాటు విచారణ ల పేరిట వేధింపులకు గురి చేయడం సరైన కాదని ప్రశ్నించే గొంతు తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సాక్షి దినపత్రిక జిల్లా బ్యూరో భద్రారెడ్డి వారి సిబ్బంది విలేకరులు, ఫోటోగ్రాఫర్లు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక,ఐజేయు నాయకులు, ఫెడరేషన్ నాయకులు,విద్యార్థి యువజన సంఘాలు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరికి 2 రోజుల జైలు శిక్షా మరియు 8 మందికి జరిమాన

**సూర్య ఇందూర్**



మద్యం తాగి వాహనాలు నడిపినటు వంటి 10 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ శుక్రవారం నాడు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ముందర హాజరుపరచగా 08 మందికి10500/- విధించి,1.కొండేటి గోపి తండ్రి పోశెట్టి వయస్సు 30 సంవత్సరాలు నివాసము చిన్నాపూర్,అను వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష 2.పోతురాజు అమృత్ తండ్రి పద్మయ్య వయస్సు 42 సంవత్సరాలు నివాసము కోటగల్లి అను వ్యక్తికి నాలుగు రోజుల రోజుల జైలు శిక్ష విధించారు.

## ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం

**సూర్య వేల్పూర్**



రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం పంపిణీలో భాగంగా పోచంపల్లి గ్రామంలో రైతు పండించిన పంటను వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం రుద్రురూ వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త విజయ్ కుమార్ మాట్లాడుతూ వానకాలంలో ఆర్ డి ఆర్ 1200 వరి రకాన్ని రైతులకు అందజేయడం జరిగిందని ఈ రకం పంటను వేయడం వల్ల ఎకరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల ధాన్యం వస్తుందని పురుగులు, తెగుళ్ల తట్టుకుంటుందని సూచించారు. రైతులు ఇప్పుడు పండించిన ఈ పంటను వానాకాలం పంటకి వానకాలం పంటకి మళ్లీ విత్తనంగా ఉపయోగించుకోవచ్చని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి రాజు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయిరాం, రైతులు గోజురు రాజేశ్వర్, రాజేందర్ ,కారోబర్ సంజీవ్, గోజురు రాజు, రైతులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

**సూర్య రెంజల్**



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి మీద దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి,దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసిం గారి భూమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ శ్రావణ్ కుమార్ కు వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్వతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి.ఇలాంటి ఘటనలు పునారవృత్తం కాకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి.అగంతకుండిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక దేశంలో భౌతిక దాడులు హేయమైన చర్య అని, బిఆర్ గవాయి గారు దళితుడు కాబట్టే ఈ దాడి జరిగిందని, సిజెఐ దళితుడు కాకుండా అగ్రకులాల వారు అయితే ఈ దాడి జరిగేధ అని ప్రశ్నించారు. దళితుల ఆత్మగౌరవం కోసం ఎంతకైనా తెగిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిన్నెర మోహన్, మండల అధ్యక్షులు, గుర్రాల పోశెట్టి, మండల సీనియర్ నాయకులు, జాదవ్ ఫకీరా నాయక్, ఎమ్మెస్ పి నాయకులు,కళ్యాణ్, మహేష్, పోశెట్టి, సాయిలు, గంగాధర్, దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో పలు వ్యాధులపై అవగాహన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ ఎస్సీ బీసీ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కీర్తన కొన్ని వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు టొబాకో వల్ల కలిగే నష్టాలను అదేవిధంగా గుండెపోటు వచ్చిన వారికి సిపిఆర్ చేసే విధానం ,మానసిక ఆందోళన కు గురవుతున్న వారికి ఎలాంటి చికిత్సలను అందించాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎస్తేర్, రాణి ,ఎస్సీ, బీసీ హాస్టల్ వార్డెన్స్ ప్రవీణ్, భోజేందర్ ,ఆరోగ్య కార్యకర్తలు రాధిక ,ఆశ వర్కర్ కవిత ,విద్యార్థులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య ఇందూర్:**

నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్ కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం క్షణికావేశంలో పురుగులు మందు తాగి అత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే.ఈ ఘటనలో దాసరి కిషన్ అదే రోజు మరణించగా,దాసరి వంశీ (30 ) చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు.దాసరి నాగమణి పరిస్థితి విషమంగా ఉండటంతో హైద్రాబాద్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈమేరకు రెండో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి

సూర్య కామారెడ్డి టౌన్

కామారెడ్డిలో శుక్రవారం రోజున జిల్లా కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై . ఓమయ్య గారు హాజరు కావడం జరిగింది , ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ఆయన అన్నారు ఇప్పటికి కింద రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ ఆదానిలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను భారతదేశంలో తీసుకువచ్చి కార్మికులకు కనీస వేతనాలు కనీస కార్మిక హక్కులు చట్టాలను కార్పొరేట్ అంబానీ ఆదరణ అప్పచెప్పారని ఆయన అన్నారు భారతదేశంలో తెలంగాణలో విద్యా వైద్యం ఉపాధి రంగాల్లో 10గంటలు 11 గంటలు పనిచేయించుకుని కార్మికుల శ్రమదోడికి గురవుతున్న కార్మికుల



సమస్యలు పట్టించుకోవడంలేదని కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత 12 సంవత్సరాలుగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు కార్మికులు కనీసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం పొందే పరిస్థితి లేదని కేవలం ఉన్నత వర్గం కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అదే బాటలో రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా కార్మికుల సమస్యలు గాలికి వదిలి ఒక అడుగు ముందుకేసి రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ పిఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భద్రత కల్పించాలని కనీస కార్మికుల హక్కులను కల్పించాలని అసంఘటిత కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని కార్మికులకు కలిస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు. బి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పసుల బాలరాజ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ . ఏఐటీయూసీ. జిల్లా నాయకులు ఎండి రఫీక్ ఎం శ్రీనివాస్ నర్సింగ్ రావు అశోక్ రవి సోఫియా సంగీత సాయిలు ఎం శ్రీనివాస్. ప్రవీణ్ . జి రాజు ఆర్ లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ సంఘాల జేపీసీ ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు

### - రాజరాజ నరేందర్ గౌడ్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేపీసీ ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ నరేంద్ర గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బిసి రిజర్వేషన్ కు మా వంతు మా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయన్నారు. కానీ ఈ బిల్లు గవర్నర్ పెండిం గ్ లో ఉంచారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత హైకోర్టు స్టే విధించడం, సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పును అమలు చేయాలని చెప్పడం బాధాకరమన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడంలో బీజేపీ నాయకత్వంలోని 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపు న్యాయమైన డిమాండ్ అని, కుట్రలు చేసి రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం సరికాదన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18న ఇచ్చిన రాష్ట్ర బందు పిలుపుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందని, బంద్ లో పాల్గొంటామని తెలియజేశారు. బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుని జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నగర అధ్యక్షులు నాగరాజు గారు మరియు డి నారాయణరావు (నాని) మాజీ నిజామాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు డిస్టిక్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ నరేందర్ 47 వ డివిజన్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్ష పదవికి నామినేషన్ పత్రాలు సమర్పించిన బీర్కూర్ మండల కాంగ్రెస్ నాయకుడు

సూర్య,బీర్కూర్



బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ అహ్మద్ అను కాంగ్రెస్ నాయకుడు కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని రాజ్యసభ సభ్యులు రాజ్ పాల్ కరోలకు నామినేషన్ పత్రాలను అందించారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అధ్యక్షులు ఎంపిక ప్రక్రియలో భాగంగా సంఘటన సృజన అభియాన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో బాన్సువాడ కు విచ్చేసినటువంటి పరిశీలకునికి నామినేషన్ పత్రాలను అందజేశాడు . ఈ సందర్భంగా అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్ నిర్మాణంలో భాగంగా డీసీసీ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలని, పార్టీ బలోపేతం కోసం పాటుపడతానని ఆయన తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి పోగు నారాయణ, బీర్కూరు పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాగరాజు, నాయకులు పోతుల వెంకటేశం, నలజేరు మొగులయ్య తదితరులు ఉన్నారు.

## రేపటి బందుకు న్యూడేమోక్రసి సంపూర్ణ మద్దత్తు

### - న్యూడేమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

సూర్య ఇందూర్



.మోపాల్ మండల కేంద్రం లో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కొరకు బీసీ సంఘాలు ఇచ్చిన అక్టోబర్ 18న జరిగే బందుకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మద్దతు తెలుపుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% శాతాన్ని చట్టంగా జీవో 9 ని విడుదల చేసింది. బీసీలకు స్థానిక సంస్థల తో పాటు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 42 శాతం చేయడాన్ని జీర్ణించుకోలేని జాగృతి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు హైకోర్టుకు పోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చెల్లదు అని కొన్ని వారాలు హైకోర్టు స్టే ఇచ్చింది. స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు అక్టోబర్ 18న రాష్ట్ర బందును ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగాల, రాజకీయంగా 42 శాతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని 18న జరిగే బందుక . మద్దతు తెలుపుతూ రాష్ట్రంలోని రైతులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు రాష్ట్ర బంద్ లో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ విజ్ఞప్తి చేస్తున్నది. విప్లవ అభివందనాలతో జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య ఈ ప్రెస్ మీట్ లో AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, న్యూడేమోక్రసి నాయకులు అగ్గు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ కు మద్దతు ప్రకటించిన బి ఆర్ ఎస్

సూర్య ఇందూర్



బీసీ బంద్ కు బీఆర్ ఎస్ పార్టీ మద్దతు ప్రకటించిందని ఆపార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుజిత్ సింగ్ ఠాకూర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా బీసీ జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర బందు లో బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ పూర్తిస్థాయిలో పాల్గొని బంధు విజయవంతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం బీఆర్ ఎస్ బీసీ నాయకులు సత్యప్రకాష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మి గెలిపిస్తే మోసం చేస్తోందని, పార్లమెంటులో చేయాల్సిన పనిని శాసనసభలో పెట్టి పనికిరాని పని చేస్తూ ఆ నేపాన్ని ఇతరులపై తోసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కేవలం స్థానిక సంస్థలకు, జరగబోవు ఎన్నికల కోసం తెచ్చిన జీవో. స్థానిక సంస్థలు ఎన్నికల్లో నే కాకుండా విద్యలో, ఉపాధిలో కూడా కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ...బీఆర్ ఎస్ బీసీ ఉద్యమ నాయకులు: చింతకాయల రాజు, మాకు రవి,సురేష్, కాళీ చరణ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా రాష్ట్ర జట్టుకు ఎంపికయినా జిల్లా క్రీడాకారులు

సూర్య ఇందూర్





గోవాలో జరిగే 35వ జాతీయస్థాయి టోర్నమెంట్ కు తెలంగాణ జట్టుకు జిల్లా నుండి ముగ్గురు క్రీడాకారు ఎంపిక కావడం జరిగింది. పురుషుల విభాగంలో ఉదయ్ కుమార్, మహిళల విభాగంలో పూజిత, లాస్య ప్రియ ఎంపికైనట్లు జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 21,22 తేదీలలో వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగినటువంటి టోర్నమెంట్లో జిల్లా జట్టు మహిళల విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో జిల్లా జట్టు మూడో స్థానం తీసుకొని రాష్ట్ర జట్టుకు ఉదయ్ కుమార్ ఎంపిక య్యాడు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుంచి 27 వరకు గోవాలో జరిగే 35వ సెపక్ తక్రా సీనియర్ నేషనల్ టోర్నమెంట్ లో పాల్గొంటారు. రాష్ట్ర జట్టుకు క్రీడాకారులు ఎంపిక పట్ల జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష,,కార్యదర్శులు కేశ వేణు, గాధరి సంజీవ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## బీసీ రాష్ట్ర బంద్ కు తమ సంపూర్ణ మద్దతు

సూర్య ఇందూర్



ఈనెల 18న తలపెట్టిన బీసీ బంద్ “బంద్ ఫర్ జస్టిస్” కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని టీజీ ఓ మరియు టీఎన్జీవో సంఘాలు నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు టీజీవో అధ్యక్షుడు అలుక కిషన్,టిఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు సుమన్,శేఖర్ లను కలిశారు. ప్రభుత్వం ఇవ్వదల్చిన 42 శాతం రిజర్వేషన్లకు అడ్డంకులు ఏర్పడడంతో బీసీ రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈనెల 18న బంద్ ఫర్ జస్టిస్” కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో టీజీవో మరియు టిఎన్జీవో వర్గం సభ్యులను కలిసి వారిని బందుకు మద్దతు కోరామని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నాడు. ఈ పోరాటం న్యాయ పోరాటమని... దీనికి అన్ని వర్గాల సహాయ సహకారాలు ఉంటేనే బంద్ విజయవంతం అవుతుందని బుస్స ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్,గంగ కిషన్, కరిపే రవీందర్, మాడవేడి వినోద్, శ్రీలత,చంద్రమోహన్, చంద్రకాంత్, నారాయణరెడ్డి, దారం భూమన్న ఆర్టీసీ శ్రీనివాస్ బాలన్న,చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా

సూర్య ఇందూర్




దీపావళి సమీపిస్తున్నప్పటికీ సరైన వేతనాలు అందకుండా నిర్లక్ష్యానికి గురవుతున్నామని ఆరోపిస్తూ నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు ఏఐటీయూసీ (AITUC) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్మికుల వేతనాలు నిలిచిపోవడం పూర్తిగా ఆసుపత్రి అధికారులు మరియు సంబంధిత శాఖల నిర్లక్ష్యమేనని నాయకులు మండిపడ్డారు. పండుగ సందర్భంలో కూడా వేతనాలు చెల్లించకపోవడం అమానుషమని వారు పేర్కొన్నారు. అలాగే,జిల్లాలోని పలు ప్రాంతాల్లో పని చేయాల్సి రావడంతో కార్మికులపై పనిభారం అమితంగా పెరిగిందని,దీనిని పరిగణలోకి తీసుకుని వేతనాలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని త్వరగా 1000 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని, కార్మికులకు ఇతర చోట్ల తిప్పకుండా ఒకే ప్రదేశంలో స్థిర ఉపాధి కల్పించాలని కూడా నాయకులు హితవు పలికారు. ఈ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని హాస్పిటల్ సూపరింటెండెంట్కు ఏఐటీయూసీ ప్రతినిధులు అందజేశారు.

## గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### - సబ్ కలెక్టర్ కిరణ్మయి

సూర్య,బీర్కూర్



గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం త్వరితగతంగా పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మీ మీ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయించాలని, ఇల్లు మంజూరైనటువంటి లబ్ధిదారులను వెంటనే ఇల్లు ప్రారంభించే విధంగా తోడ్పడాలని ఆమె తెలియజేశారు. ఆమె వెంట మండల ప్రత్యేక అధికారి అనిల్, తహసిల్దార్ భుజంగరావు, మండల పరిషత్ అధికారి మహబూబ్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# బీసీ బంద్‌కు సర్వత్ర మద్దతు

**సూర్య ఇందూర్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బీసీ బంద్ కు మద్దతు గా శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల అన్ని యూనియన్లు, జర్నలిస్టులు పూర్తి మద్దతును తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్రం బీసీ బంద్ కు మద్దతుగా నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బీసీలకు ఎన్నో సంవత్సరాల నుండి అన్యాయం జరుగుతుందని, బీసీ లకు న్యాయం చేయుటకు నేటికైనా బీసీ లందరికీ 42% రిజర్వేషన్ కల్పించుటకు పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు, అందుకు అన్ని కుల సంఘాలు , న్యాయవాదులు, వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, పాటీగల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు కూడా శనివారం



నిర్వహించే బంద్ కార్యక్రమానికి పూర్తి మద్దతును తెలిపారు. తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ పోరాటం ప్రారంభం మాత్రమే అని , బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం అయ్యేంతవరకు ఉద్యమంల కొనసాగుతూనే ఉంటుందని, అందుకు బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా అయితే ఊవ్వేతునా కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో, అదేవిధంగా బీసీల రిజర్వేషన్ 42 శాతం అయ్యే అంతవరకు బిసి ఉద్యమం అంతవరకు కొనసాగుతూనే ఉంటుందని బీసీ నాయకులు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ చైర్మన్ పోతనకల్ లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ బొబ్బిలి నరసయ్య, రాష్ట్ర ఆర్య క్షత్రియ వైస్ ప్రెసిడెంట్ అంబదాసరావు, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆదె ప్రవీణ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ సెక్రటరీ బైర శేఖర్, ఆర్గనైజ్ సెక్రెటరీ మండే మోహన్, సీనియర్ జర్నలిస్టులు జమాల్పూర్ గణేష్ , పాకాల నర్సింలు, గంగాదాస్, రాజేష్, పంచారెడ్డి శ్రీకాంత్, రజినిష్, గంగారెడ్డి, కట్ట సతీష్, సతీష్ గౌడ్, నరసయ్యచారి, వెంకటేష్, రామచంద్ర రెడ్డి, సంగీత , శంకర్, వినోద్ కుమార్, చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని వినతి

**సూర్య- నవీపేట్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని సిపిఎం పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్ భవన్ ముట్టడికి పిలుపునిస్తూ, మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ. భాజపా బీసీ రిజర్వేషన్ పట్ల ద్వంద వైఖరిని అవలంబిస్తుందని దానికి నిరసనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థను వాడుకుంటూ తెలం గాణ శాసనసభ, శాసనమండలిలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును అమలు చేయకుండా అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 నెలల పాటు బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి యువతకు ఉద్యోగ అవకాశాల్లో కూడా 42% రిజర్వేషన్ అమలు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ సింగ్, షేక్ మహబూ బ్, జి గౌతమ్, షేక్ బాబు, గణేష్, దేవన్న పాల్గొన్నారు.

## రిజ్వాన్ హర్షద్ కు ఘన స్వాగతం పలికిన నవీన్ రెడ్డి

**సూర్య ఇందూర్:**



నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం నిజామాబాద్ రూరల్ నియోజక వర్గానికి విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు కర్ణాటక రాష్ట్ర శివాజీనగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ కి స్వాగతం పలికిన మూడవ డివిజన్ కాంగ్రెస్ యువనాయకులు నవీన్ రెడ్డి, సందీప్, కిషోర్

## వ్యవసాయ కళాశాల మంజూరు చేసిన సీఎం కు కృతజ్ఞతలు

**- గడుగు గంగాధర్**

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన వ్యవసాయ కళాశాల మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ధన్యవాదాలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా జిల్లా ప్రజలు, జిల్లా రైతాంగం వ్యవసాయ కళాశాల కోసం ఎదురుచూస్తున్నారని రైతుల పక్షపాతి సీఎం జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయడం గొప్ప విషయం అన్నారు. తాను సైతం జిల్లాకు వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి పలు మార్లు వ్యవసాయ కళాశాల గురించి విజ్ఞప్తి చేశానని ఆయన తెలిపారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జిల్లా అభి వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లాకు వ్యవసాయ కళాశాల తేవడం లో ఆయన పాత్ర కూడా ఉందని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వ్యవసాయ కళాశాల మంజూరు చేయించినం దుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి, జిల్లా నాయకులకు వ్యవసాయ కళాశాల జిల్లాకు మంజూరైనందున ధన్యవాదాలు తెలిపారు.

## దుమ్ముతో గ్రామస్తులు అవస్థలు

### -మాస్కులు ధరించి నిరసన

**సూర్య - నవీపేట్**



మండలంలోని ఫకీరాబాద్ గ్రామ స్తులు దుమ్ము నుండి రక్షణ కల్పించాలని నిజామాబాద్, బాసర రహదారిపై శుక్రవారం మాస్కులు ధరించి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిజామాబాద్ బాసర వెళ్ళు రహదారిపై నేషనల్ హైవే, రైల్వే డబ్లింగ్ పనుల కొరకు కంకర, మొరం టిప్పర్లు వందల సంఖ్యలో గత కొన్ని నెలలుగా తిరగడంతో గుంతలు ఏర్పడగా గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులు గుంతలు పూడ్చేందుకు డస్ట్ పోసి వదిలేశారని దీంతో వందల సంఖ్యలో వాహనాలు తిరగడంతో ఆ దుమ్ము ప్రయాణికులతో పాటు వ్యాపార సముదాయాలపై పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని మాస్కులు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అనంతరం నిరసన స్థలానికి విచ్చేసిన ఎమ్మార్వో వెంకటరమణకు వినతి పత్రం అందించారు. వెంటనే బీటీ రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందీప్, మురళి, రవి, గంగాధర్, రాజు, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టి సి లక్కీడ్రా విజేతలకు చెక్కుల పంపిణి

**సూర్య ఇందూర్**



ఆర్టీసీ ప్రయాణికులు సెప్టెంబర్ 26 నుండి ఈనెల 6 వరకు ఆర్ టి సి లోని ప్రత్యేక బస్సుల్లో ప్రయాణించి టికెట్ లను ప్రధాన బస్ స్టాండ్ లో లక్కీ డ్రా కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బాక్స్ లో వేయడం జరిగింది. ఈ నెల 8న పోలీస్ కమీషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా విజేతల ను ఎంపిక చేసారు.ప్రతి జిల్లా లో ముగ్గురిని ఎంపిక చేయడం జరిగిందని ఆర్ ఎమ్ జ్యోత్స్న తెలిపారు. శుక్రవారం ఆర్ టి సి ప్రాంతీయ కార్యలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో ట్రాఫిక్ ఏ సి పి మస్తాన్ అలీ ముఖ్య అతిథి గా విచ్చేసి విజేతలకు చెక్కుల పంపిణి చేసారు. ప్రథమ బహుమతిగా గెలుపొందిన చంద్రయ్యకు 25,000,ద్వితీ య బహుమతిగా గెలుపొందిన షేక్ బాబర్ కు 15,000/- రూపాయలు, తృతీయ బహుమతిగా గెలుపొందిన రామ్ ప్రసాద్ కు 10,000/- రూపాయలు గెలుపొందిన విజేతలకు బహుమతులుగా ప్రధానం చేసినట్లు ఆమె వివరించారు. రంగారెడ్డి రీజియన్ పరిది లోని సమియా తబస్సుమ్ కు మొదటి బహుమతి. రెండవ బహుమతి అజార్ కు ఇక్కడే చెక్కులను అందచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం జ్యోత్స్న మాట్లాడుతు ఆర్ టి సి ని ఆదారిస్తున్న ప్రయాణికులకు ధన్యవాదాలు తెలియజేసి,ఆధరణ ఎప్పటికి ఆర్ టి సి పై ఇలాగే ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ సి పి మస్తాన్ అలీ, ఆర్ టి సి రీజియన్ మేనేజర్ జ్యోత్స్న, డిప్యూటీ ఆర్ ఎమ్ మధుసూదన్ రావు, డిపో 1 మేనేజర్ ఆనంద్,పర్సనల్ ఆఫీసర్ పద్మజ,ఆర్ టి సి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**సూర్య- నవీపేట్**



రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకో వాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ రిజిస్ట ర్ రమావతి అన్నారు. మండల కేంద్రంలో గల నవీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆమె వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రైతులు పండించిన పంటలను కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 2025- 26 కరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడ్ రకానికి 2389, సాధారణ రకానికి 2369 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా రైతులు నాణ్యత పరిమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధరలు పొందాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మహేష్ గౌడ్, మోస్రా సాయరెడ్డి, సంజీవ్ రెడ్డి, ప్రసన్న కుమార్, గణేష్, రాము, సాయిబాబా తోపాటు రైతులు పాల్గొన్నారు.

## తాహాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నిరసన

**సూర్య- నవీపేట్**



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా శు క్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాహాసిల్దార్ కార్యాల యం వద్ద నిరసన తెలిపి తాహాసి ల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మాట్లాడు తూ. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తి మీద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షపడేల స్వతంత్ర దర్యాప్తు ను చేయాలని, అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ జరిపించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సూచించారు. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైన దని, ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి మీద రాజ్యాంగ మీద జరిగిన దాడిగానే భావిస్తున్నామని, నిందితుడు రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమార్, గోపి, వెంకట్, పోశెట్టి, బాబు రాయల కృష్ణ, గద్ద బాబు తదితరులు పాల్గొన్నారు.

## సోమలింగేశ్వర ఆలయం నుండి మహా పాదయాత్ర

**సూర్య నసురుల్లాబాద్**



బాన్సువాడ నియోజక వర్గం నస్రుల్లాబాద్ మండలంసోమలింగేశ్వర స్వామి ఆలయం నుండి పండర్పూర్ వైపు మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభ మైంది.రాములు మహారాజ్ స్వామి మహా పాదయాత్ర కమిటీ అధ్యక్షులు, నాందేవ్ మహా రాజ్ భజన సాంప్రదాయపడం కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ పాద యాత్ర సోమలింగేశ్వర ఆల యం వద్ద ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభ మైంది.పాదయాత్రలో పాల్గొన్న స్వాములను జెండా ఊపి స్వాగతం పలికిన బోర్లం గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వా రెడ్డి,ఈ సందర్భంగా స్వాములకుఆశీర్వచనాలుఅందజేశారు. కార్యక్రమంలో బాన్సువాడ మండల నాయకులు గోపన్ పల్లి సాయిలు,మన్నే చిన్న సాయిలు,సతీష్ గౌడ్,మన్నే రమేష్ తదితరులు పాల్గొన్నారు.మహా పాదయాత్రలో కబీర్ మహా రాజ్, భూమయ్య మహారాజ్, కిష్టయ్య మహారాజ్,మంద సాయిలు మహారాజ్,విట్టల్ మహారాజ్,కిషోర్మహారాజ్, పండరిమహారాజ్,భాస్కరమహారాజ్,అంబయ్యమహారాజ్,సుదర్శన్ మహారా జ్,గంగాధర్ మహారాజ్లుపాల్గొని భక్తి సందేశాన్ని ప్రసా రంచేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు మోడల్ జిల్లాగా ఏర్పాటుకు కృషి

**- పోలీస్ కమిషనర్**

**సూర్య ఇందూర్**

మన తెలంగాణ రాష్ట్రంలో ఐరాడ్ మరియు ఈడార్ ప్రాజెక్టుని నిజామాబాద్ జిల్లాలో జులై 2021 నుండి రోడ్డు ప్రమాదాల నివారణకు మరియు వాటిలో తీసుకోవలసిన జాగ్రత్తల కొరకు డేటా అనాలసిస్ కొరకు మొట్టమొదటి సారిగా భారతీయ ప్రభుత్వం అమలు చేసింది. ఈ ప్రాజెక్టులో వివిధ డిపార్టుమెంటుల సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహన శిక్షణ మరియు సామూహిక కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ ప్రాజెక్టులో పోలీస్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ శాఖ, ఆరోగ్య శాఖ మరియు రహదారుల శాఖల సమన్వయంతో పనిచేస్తాయి. ఈ ప్రాజెక్టులో నిజామాబాద్ జిల్లాతో పాటు ఇతర జిల్లాలు అన్నీ కూడా మొదలు పెట్టినప్పటికీ నిజామాబాద్ జిల్లా ప్రగతిపథంలో దూసుకెళుతుంది. నిజామాబాద్ జిల్లా తెలంగాణలో ప్రప్రాత్తమంగా మార్చ్ 23 నాటికి ప్రతీ విభాగాన్ని ఈ ప్రాజెక్టుకి అనుసంధానం చేసింది. దీని వలన ప్రప్రథమంగా ఐరాడ్ మరియు ఈడార్ అప్లికేషన్ ఉపయోగించి, బ్లాక్ స్పాట్స్ అనగా అత్యధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలు. మన నిజామాబాద్ జిల్లాలో బీటా వెర్షన్ ఉపయోగించే అతికొద్ది




జిల్లాలలో ఒకటి అందువలన మనం తెలంగాణలో ఇతర జిల్లాలతో పోల్చినప్పుడు అందరికంటే ముందు ప్రగతిపథంలో దూసుకు వెళ్తున్నాం. ఈ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలోనే మొదటిసారిగా 50 కంటే ఎక్కువ ప్రమాదస్థలాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ గారు కలిసి సందర్శించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగినది. దాదాపు 200 కన్న ఎక్కువ రోడ్డు ప్రమాద అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు, కాలేజీలు మరియు సామూహిక ప్రదేశాలలో వివిధ శాఖల సమన్వయంతో 2021 నుండి ఇప్పటివరకు నిర్వహించడం జరిగినది. అవగాహన కార్యక్రమాలే కాకుండా వినూత్న రీతుల్లో ముందు కెళుతూ ఆర్మూర్ జక్రాన్ పల్లి, ఎడ్పల్లి నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిల్లో ప్రమాదాల నివారణకు డమ్మీ రోడ్డు ప్రమాద ప్రదర్శన నిర్వహించడం జరిగినది. ( ఏర్పాటు చేయడం జరిగినది) దీని వలన ఆ ప్రదేశంలో ప్రమాదాలు గననీయంగా తగ్గినాయి. మన నిజామాబాద్ జిల్లాని మోడల్ జిల్లాగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో పోలీసు మరియు ట్రాన్స్పోర్టు విభాగాల అధికారులకు శిక్షణ కార్యక్రమాలను ఇవ్వడం జరిగినది. మన కార్యక్రమాలని ఎన్.ఐ.సి వెబ్సైట్ 2023లో ఇట్టి విషయాన్ని ప్రచూరించినారు. ఇందులో ఐరాడ్ మరియు ఈడార్ ప్రాజెక్టు గురించి ప్రచూరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం ముందుకు వెళ్లడానికి వివిధ విభాగాల సహకారంతో పాటు డి.సి.ఆర్.బి(D.C.R.B) సహకారం గణనీయంగా కలదు. ఇట్టి వివిధ విభాగాల సహకారంతో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఏడు శాతం మరణాలు తగ్గినాయి. ఇది డిసెంబర్ చివరి వారం వరకు 20 శాతం తగ్గేలా ప్రణాళికలు రూపొందించ బడుతున్నాయి. భవిష్యత్తులో ప్రమాదాల నివారణతో పాటు ప్రమాదంలో బాధితులకి మరియు వారికి అందించే సమయ ంలో కూడా ముందుంటూ యువతకు, విద్యార్థుల కు అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిజామాబాద్ జిల్లాను " మోడల్ జిల్లాగా" సాగించేలా ప్రణాళికలు రూపొందించ బడుతున్నాయి అని గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.

# పోగొట్టుకున్న 164 సెల్ ఫోన్ లు రికవరీ

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో ప్రతినెల పోగొట్టుకున్న మొబైల్ రికవరీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. గత 15 రోజుల్లో ఒక వంద 64 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికి నిత్యవసర వస్తువుగా మారిందన్నారు. అందులో భాగంగా వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు పాస్వర్డ్ సోషల్ మీడియా అకౌంట్లు పర్సనల్ ఫోటోలు వంటి కీలకమైన డేటా ఉంటుందని ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు కేవలం పరికరాన్ని మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారాన్ని ఆర్థిక భద్రతను కూడా కోల్పోతున్నారు. అని అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. అలాగే సిమ్ కార్డును బ్లాక్ చేసి అదే నెంబర్తో కొత్త సిమ్ కార్డు తీసుకోవాలని సూచించారు. అనంతరం సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ను సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. ఈ ఏడాది ఎనిమిదో దఫాగా గత 15 రోజుల్లో ఈ బృందం 164 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఏడాది లో ఇప్పటివరకు మొత్తం 2.53 కోట్ల విలువచేసే 1579 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు వాటిని బాధితులకు అందజేశామన్నారు. పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 6. 45 కోట్ల విలువచేసే 4,026 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల వివరాలు బాధితులకు తెలియజేస్తామని బాధితులు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ బాలరాజును 8712686114 ఫోను సంప్రదించి సంబంధిత వివరాలు చూపించి మొబైల్ ఫోన్లను తీసుకెళ్లవచ్చని ఆయన సూచించారు.

# పాఠశాలకు రూ. కోటి విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే బిగాల

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. కోటి విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం ఆయన తన సోదరుడు బిగాల మహేష్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి కోటి రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

# ఇస్రో సందర్శనకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినీలు నందిని, మహీక్ లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అభినందించారు. శుక్రవారం పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థినీలు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సందర్శనకు ఎంపికైనందుకు వారిని అభినందించి నోటు బుక్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, సైన్సు ఉపాధ్యాయుడు తమ్మల రాజు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి పంట మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వరి పంటకు మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా పాలనాధి కారి ఆశిష్ సంఘ్వాన్. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం, క్యాంప్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పౌరసరఫరాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం సరఫరా చేసిన "వరి పంటకు మద్దతు ధర" పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ యొక్క పోస్టర్లు జిల్లాలోని ప్రతీ పి.పి.సి. సెంటర్లకు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డి.సి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఏ సురేందర్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సరఫరలో అంతరాయం

**సూర్య- నవీపేట్**

నవీపేట్ సెక్షన్ పరిధిలో గల 13/11 కెవి యంచ విద్యుత్ ఉప కేంద్రం నందు మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారి ఏడిఈ ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున 13/11 కెవి యంచ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

# పార్టీ ఆదేశిస్తే బీర్కూర్ ఎంపీటీసీగా పోటీ చేస్తా

**- యువ నాయకుడు**

**సూర్య.బీర్కూర్**



పార్టీ ఆదేశిస్తే బీర్కూర్ ఎంపిటిసి 1 గా పోటీ చేస్తానని భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు బిరుగొండ ఒక ప్రకటనలో తెలియజేశారు. రాబోవు రోజులలో తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని యువకులు గ్రామ అభివృద్ధికి ముందుకు వచ్చి స్థానిక సంస్థల ఎన్నికలలో యువకుల సత్తా తెలియజేయాలని ఆయన తెలియజేశారు. యువత రాజకీయాలకు వస్తేనే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని గ్రామం అభివృద్ధి చెందాలంటే సరియైన నాయకుడిని ఎన్నుకొని గ్రామం అభివృద్ధి చేసుకునే విధంగా ప్రజలు ఆలోచించాలని ఆయన తెలియజేశారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఒక్క భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని ఆయన తెలియజేశారు.

# బీసీ బంద్‌కు బీఎస్పీ మద్దతు

**సూర్య బోధన్**

అక్టోబర్ 18న జరగనున్న బీసీ రాష్ట్ర బంద్‌కు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) పూర్తి మద్దతు ప్రకటించింది. బోధన్ బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు న్యాయవాది నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు సింగడే పాండు, ప్రధాన కార్యదర్శి సిరివెన్నె సంతోష్ మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయకుండా డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. విద్యాసంస్థలు, వ్యాపారులు, ప్రజలు అందరూ బంద్‌కి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బోధన్ అసెంబ్లీ ఇంచార్జి నీరడి రవి, అసెంబ్లీ అధ్యక్షుడు రమేష్ దాస్, సాలూర మండల అధ్యక్షుడు వాగమారే జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**సూర్య, పెద్ద కొడప్ గల్**



మండలంలోని కాస్లాబాద్ గ్రామానికి చెందిన పస్కే నడిపి సాయిలు తండ్రి అంజయ్య(50) అనే వ్యక్తి భార్యతో గొడవపడి విడాకులు కాగా, మృతుడు తన తమ్ముడైన పసుకే లింగయ్య వద్ద ఒంటరిగా ఉంటూ అప్పుడప్పుడు కూలి పనులకు వెళ్తుండేవాడు. మంగళవారం ఉదయం సుమారు 11 గంటలకు తన తమ్ముడు లింగయ్య ఇంటివద్ద భోజనం చేసి సీతాఫల కాయల గురించి ఇంట్లో నుండి బయలుదేరి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. మృతుని తమ్ముడు లింగయ్య గ్రామస్తులతోపాటు కలిసి కాస్లాబాద్,బేగంపూర్ గ్రామ శివారులలో గాలిస్తుండగా శుక్రవారం ఉదయం మృతుడి శవము మండలంలోని బేగంపూర్ గ్రామ శివారులోని కింది చెరువు కట్ట మధ్య భాగంలో నీటిలో మునిగిపోయి తేలాడుతూ గుర్తించడం జరిగింది. మృతుడికి గత కొంతకాలంగా కండ్లు సరిగా కనిపించక చెరువు కట్ట పై నుండి నడుచుకుంటు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కట్ట పైనుండి చెరువులో పడి ఈత రానందున నీటిలో మునిగి చనిపోయినట్లుగా మృతుని తమ్ముడు లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# స్కూల్ వాహనాలు నడిపే డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**- ఎస్ఐ మహేష్**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలో స్కూల్ వాహనాలు నడిపే డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృత స్థాయిలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి స్కూల్ పిల్లల వాహనాలు, స్కూల్ పిల్లల ఆటోలను నడపకూడదని అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. వీరే కాకుండా స్కూల్ పిల్లలను తీసుకువెళ్లే ద్విచక్ర వాహనదారులు కూడా తమ పిల్లల సేఫ్టీ కొరకు ఎటువంటి మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ఆయన కోరారు. అంతేకాకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనికి కామారెడ్డి జిల్లా ప్రజలు పట్టణ ప్రజలు పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్ విషయాలలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని దీనిని ప్రజలు గమనించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర బంద్ కు పిలుపు – బంద్ సెగ ఢిల్లీకి తాకాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతల శంకర్ నేత**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



నేడు రాష్ట్ర బంద్కు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతల శంకర్ నేత పిలుపునిచ్చారు శుక్రవారం కామారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ నేడు జరిగే రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీ నాయకులకు తాకలని కోరారు ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు సాధించేవ రకు ఈ పోరాటం ఆగదని, బీసీలంతా ఏకమై రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.రాష్ట్ర బంద్ ముగింపు కాదని.. ఇది ఆరంభం మాత్రమేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించడం బీసీల పట్ల వ్యవస్థ లు వ్యతిరేకంగా ఉన్నాయన డానికి నిదర్శనమని బిసి బంద్ ద్వార దేశంలో భూకంపం సృష్టిస్తమని ఆయన హెచ్చరి ంచారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడానిక పూర్తి బాధ్యత వహించాలని . బీసీలకు 42% రిజర్వేషన్ల శాతం ప్రకటించాలని ఆరోపించారు. సమగ్ర కులగణన మొదలుకొని.. బిల్లును రాష్ట్రపతికి పంపడం, అది పెండింగ్ లో ఉండగానే ఆర్డినెన్స్ తేవడం, బాధాకరం ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ సోదరు లకు రాజ్యాం గంలో రక్షణ కల్పించి నట్టుగానే.. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల రిజర్వేషన్లకు రక్షణ కల్పించాలని ఆయన డిమా ండ్ చేశారు. రిజర్వేషన్ల అమలును రాష్ట్రాలకే అప్పగించాలని, అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. దీని కోసం భవిష్యత్తులో జరిపే సుదీర్ఘ పోరాటంలో కులాలు, సంఘాలు, పార్టీలకు అతీతంగా ఉద్యమించడా నికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## 42 శాతం రిజర్వేషన్ల కొరకై తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు

**- బీసీ జేఏసీ**

**సూర్య కామారెడ్డి టౌన్**



42 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా తెలంగాణ బందును విజయవంతం చేయాలని బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ జిల్లా ముఖ్య సంఘాలు బీసీ సంఘాల నాయకులు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ బందుకు మద్దతు ప్రకటించారు. రానున్న రోజులు రాష్ట్రంలో 57% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో స్థానిక ఎన్నికలకు వెళ్లాలని అన్ని పార్టీలు సహకరిం చాలని న్యాయస్థానము బీసీలకు న్యాయం చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బట్టు విట్టల్, సిపిఐ కార్యదర్శి జాన్ వెస్లీ, కుంభాల రవి యాదవ్ , పున్న రాజేశ్వర్, నల్లమడుగు గోవర్ధన్ పంతులు శ్రీనివాస్ ,అదే విధంగా జిల్లాలోని విద్యార్థి సంఘాలతో పాటు అన్ని కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో శుక్రవారం 44వ జాతీయ రహదారిపై పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా, నిజామాబాద్ వైపు నుండి హైదరాబాదుకు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా పరిమితికి మించి అమ్మకానికి తరలిస్తున్న 23 ఆవులు, 17 ఎడ్లు, 13 లేగలను స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు లారీని స్వాధీనం చేసుకొని డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## నూతన పట్టువస్త్రలంకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల బీఆర్ఎస్ నాయకుడు వంశీకృష్ణ గౌడ్,పుత్రిక, మనస్విని,పుత్రుడు ,హరివిలాస్ గౌడ్, ల నూతన పట్టువస్త్రలంకరణ మహోత్సవం శుక్రవారం హరిత హెూటల్, ఏడుపాయల్లో నిర్వహించగా ఈ మహోత్సవంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, పాల్గొని చిన్నారులను ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

**సూర్య వేల్పూర్**



ప్రస్తుత సీజన్ లో పశువులకు ప్రభలుతున్న గాలికుంటు వ్యాధి నివారణకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న గాలికుంటు నివారణ టీకాలను విధిగా యజమానులు తమ తమ పశు వులకు ఇప్పించాలని మండల్ వెటర్నరీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్. సంతోష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కోమన్ పల్లి లో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమంను నిర్వహించి, గ్రామంలోని అన్ని పశువులకు గాలికుంటు టీకాలను ఇచ్చారు. ఈ సందర్బ ంగా డాక్టర్ మాట్లాడుతు ఈ గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు నోటిలో నుండి చొంగ కారడం, నాలుక పగలడం, కాళ్ళ గిట్టేల మధ్య పుండ్లు కావడం లాంటి లక్షణాలు ఉంటాయాన్నారు. ఈ గాలికుంటు రాకుండానే ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఈ టీకాలను ఇస్తున్నా మని సంతోష్ రెడ్డి అన్నారు. రైతులు ముందస్తుగా టీకాలు వేసుకొని మీ యొక్క పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని ఆయన సూచనలు ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ రైతులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పి సురేష్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్, గంగాధర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్, దయానంద్ గోపాలమిత్ర జావిద్లు పాల్గొన్నారు.

## బాతులు మేపడానికి వచ్చి విద్యుత్ షాక్ తో చిత్తూరు యువకుడు మృతి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



బాతులు మేపడానికి వచ్చి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం చిత్తూరు జిల్లా రామసముద్రం గ్రామానికి చెందిన సయ్యద్ చోటు (16) అనే యువకుడు తన తల్లిదండ్రులు సయ్యద్ ముంతాజ్, సయ్యద్ మహమ్మద్ భాష లతోపాటు మరి కొంతమంది వ్యక్తులతో కలిసి వర్షాకాలం ముగియడంతో తెలంగాణలోకి బాతులు మేపుకొనుటకై ఈనెల 12వ తేదీన బయలుదేరి శుక్రవారం నాటికి మండల కేంద్రానికి చేరుకున్నారన్నారు. శు క్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో నాగిరెడ్డి పేట గ్రామ శివారులో సాయంత్రం 6 గంటల ప్రాంతంలో సయ్యద్ చోటు బాతులను మేపుకుంటూ ఉండగా, కొన్ని బాతులు మందలో నుండి ప్రక్కకు వెళ్లడంతో వాటిని మందలోకి కలిపే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు ఓ బోరుబావి వద్ద స్టార్టర్ బాక్స్ కు ఉన్న విద్యుత్ వైరు సయ్యద్ చోటు కాలుకు తగిలి విద్యుత్ షాక్ తగిలి క్రింద పడిపోయాడన్నారు. వెంటనే సయ్యద్ చోటును చికిత్స నిమిత్తం స్థానికుల సహాయంతో మండల కేంద్రంలోని జెఎస్ఎమ్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చోటు అప్పటికే మృతి చెంది ఉన్నాడని వైద్యుడు ధ్రువీకరించినట్లు తెలిపారు. దీంతో మృతుని తల్లి సయ్యద్ ముంతాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

**సూర్య మాక్లూర్**

మండలంలోని దాస్ నగర్ మహాత్మా జ్యోతిభాపులే గురుకుల కళాశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికవ్వడం జరిగింది.ఎంపికైన విద్యార్థినులు భవిత మొదటి సంవత్సరం ఎంపీసీ,పావని మొదటి సంవత్సరం బైపిసి,పూజ మొదటి సంవత్సరం బైపిసి విద్యార్థినులు సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు.

## మురుగు కాలువల నిర్మాణం గురించి మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**సూర్య బోధన్**



వార్డు నెంబర్ 15 లో గల పాన్ గల్లిలో గత 15 సంవత్సరముల నుండి నూతన మురుగు కాలువల నిర్మాణం చేపట్టలేదు. ఉన్న వాటిలో సరిగ్గా శు భ్రం చేయలేక పాములు, క్రిమి కీటకాలు తిరుగుతున్నాయి. కావున దయచేసి తమ వార్డును పరిశీలించి నూతన డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందికట్ల వాసు సూరమోహన్, తోపారం అశోక్, నిఖిల్, సంజయ్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎస్పీకి ఫిర్యాదు

**-డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు**

**సూర్య కామారెడ్డి టౌన్**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎస్పీకి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు శుక్రవారం రోజున ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో రేవంత్ పైన ప్రభుత్వం పైన ప్రొకెటివ్ వార్తలు పెట్టి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారని రేవంత్ పైన దుష్ప్రచారం చేస్తున్నారని ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకొని ఉండాలని , కేటీఆర్ పై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఎస్పి గారికి కాంగ్రెస్ ముఖ్య నాయకులు అందరూ కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పండ్ల రాజు పంపరి లక్ష్మణ్ చాట్ల రాజేశ్వర్ గోనె శీను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బీసీ బంద్ విజయవంతం చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటీ రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపు**

**సూర్య,లింగంపేట్**



నేడు జరిగే బీసీ బంద్ విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటీ రమేష్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శు క్రవారం అయన లింగంపేట్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు,ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ల ఆదేశాల మేరకు నేడు తలపెట్టిన రాష్ట్ర బంద్ కు మద్దతు తెలిపి విజయవంతం చేయాలన్నారు.బీసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తూ బీసీ కుల సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన బందులో బిఆర్ఎస్ నాయకులు పాల్గొనాలన్నారు.ఐక్య పోరాటంతోనే 42 శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తామని పేర్కొన్నారు.బందుకు అన్ని వాణిజ్య,వ్యాపార సంబంధ సముదాయాలను మూసివేసి బందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పోకల సాయిరాం,పార్టీ నాయకులు వివేకానంద,పర్వయ్య,నరేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానించిన మాజీ జెడ్పీటిసి

**- ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని మెల్లకుంట తండా కు చెందిన కొర్ర గోవింద్ కుమారుడు కొర్ర కళ్యాణ్,ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో లక్ష 38వేల ర్యాంకు పొంది తెలంగాణ రాష్ట్రంలో 2300 ర్యాంకు సాధించి సిద్దిపేట గవర్నమెంట్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కొర్ర కళ్యాణ్,కు శుక్రవారం స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి పట్టుదలతో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల గ్రామానికి ఎంతో గర్వకార ణమన్నారు.వైద్య విద్య లోనూ పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్గా రాణించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావలన్నారు. కోర్సు పూర్తిచేసిన అనంతరం డాక్టర్ గా నిరు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి, కళ్యాణ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.